క్లుప్తంగా

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం



బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

రామన్నపేట : మండలంలోని మునిపంపుల గ్రామంలో నాభిశిల(బొడ్రాయి) ప్రథమ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అర్చకులు దౌలాతాబాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో పూజలు హోమాలు, జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తాజా మాజీసర్పంచ్ యాదాసు కవితాయాదయ్య, మామిడి పద్మారెడ్డి, కట్ట యాదయ్య, మామిండ్ల కుమారస్వామి, గునుగుంట్ల సత్యనారాయణ, ఉంబ్రాతి నర్సింహ, రచ్చ రమేష్, తాళ్ల వెంకటేశం, ఏలూరి రవి, బూడిద నర్సింహ, కూనూరు భాస్కర్, గాదె వెంకటేష్, బూడిద భిక్షం, బూడిద ముత్యాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లింగయ్యకు ఘన నివాళి



వర్ధంతిలో పాల్గొన్న నాయకులు

మోటకొండూర్ : మండలంలోని వర్దూర్ గ్రామానికి చెందిన గట్టికొప్పుల లింగయ్య 3వ వర్ధంతిని సీపీఐ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, ఆలేటి బాలరాజు, పల్లె వెంకన్న, రాములు, వెంకన్న, శ్రీను, సిద్దులు, ప్రవీణ్, అశోక్, మధు, పాండు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

చెరువు తూము, కత్వ ధ్వంసంపై ఫిర్యాదు



నీటిపారుదల శాఖ అధికారి కార్యాలయం వద్ద వినతిపత్రంతో రైతులు

వలిగొండ : మండలంలోని ఆరూర్ గ్రామ ఊరచెరువు తూము, కత్వ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు భువనగిరిలోని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి కార్యాలయంలో శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. చెరువు తూము, కత్వను గ్రామానికి చెందిన కొందరు జేసీబీతో తవ్వి పక్కనుంచి ఉన్న మిషన్ భగీరథ పైపులైన్ వేశారని, వెంటనే అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సుక్క ముత్యాలు, జక్కిడి శ్రీనివాస్‌రెడ్డి, సుక్క ముత్యాలు, కొప్పుల బాలరాజు, నర్సిరెడ్డి, జక్కిడి నర్సిరెడ్డి, సామ రాంరెడ్డి, కృష్ణ, యాదయ్య, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

టీడీపీ హయాంలోనే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు

చౌటుప్పల్ : తెలుగుదేశం పార్టీతోనే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు దక్కాయని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను సమాయత్తం అవుతున్నామని టీడీపీ మండల అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్య అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లోని సమస్యలు పరిష్కారం కావాలంటే టీడీపీ అభ్యర్థులు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం, నాయకులు పర్వతాలు, రఘుపతి, కోటేశ్వర్, జంగయ్య, శ్రీనివాస్, గోవిందచారి, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు



బోనాలతో వస్తున్న మహిళలు

భువనగిరి రూరల్ : మండలంలోని మన్నెవారిపంపులో బొడ్రాయి, పెద్దమ్మతల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా బోనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బోయిని పాండు, బోయిని కళ, గుండ్ల నర్సిరెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వెంకటస్వామి, ఎనబోయిన రాజయ్య, బోయిని భిక్షపతి, బోయిని గండయ్య, గండె మల్లారెడ్డి, జంగారెడ్డి, సామల సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా శనివారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో క్షేత్ర పాలకుడు ఆంజనేయ స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకం, హోమం నిర్వహించారు. అనంతరం దాతల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



భువనగిరి : హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



చౌటుప్పల్ : పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్, భక్తులు



భువనగిరిరూరల్ : సురేంద్రపురిలో..



మోత్కూరు : పూజలు చేస్తున్న భక్తులు



రామన్నపేట : హోమంలో పాల్గొన్న భక్తులు



గుండాల : హనుమాన్ జయంతిలో పాల్గొన్న భక్తులు



భూదాన్‌పోచంపల్లిలో హనుమాన్ చాలీసా పారాయణం



వలిగొండ : శ్రీమత్స్యగిరి ఆలయంలో..



భూదాన్‌పోచంపల్లి : పూజలు నిర్వహిస్తున్న భక్తులు



రామన్నపేట : వెల్లంకిలో..



సంస్థాన్ నారాయణపురంలో పూజలు చేస్తున్న భక్తులు



చౌటుప్పల్‌లో అన్నదానం చేస్తున్న దాతలు



బొమ్మలరామారం : బోగ్ బండార్ నిర్వహిస్తున్న భక్తులు

నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించనున్నట్లు తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర అవతరణ వేడుకలకు కార్యాలయాలు ముస్తాబు



ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

ఆత్మకూరు(ఎం) : రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను ముస్తాబు చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాన్ని, ఆయా గ్రామపంచాయతీల కార్యాలయాలను మామిడి ఆకులు, రంగు కాయితాల తోరణాలతో అలంకరిస్తున్నారు.

దశాబ్ది ఉత్సవాలకు తరలిన నాయకులు



దశాబ్ది ఉత్సవాలకు వెళ్తున్న మహిళలు

ఆత్మకూరు(ఎం) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించే దశాబ్ది ఉత్సవాలకు మండల కేంద్రం నుంచి బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో పలువురు నాయకులు శనివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణా ఉపేందర్ రెడ్డి మాట్లాడారు. వెళ్లిన వారిలో కోల యాదలక్ష్మి, గుండు సునీత, కోల స్వరూప, ఎలిమినేటి అంజమ్మ, శిరీష, నవనీత తదితరులు ఉన్నారు.

యువత రక్తదానం చేయాలి



రక్తదానం చేస్తున్న యువకులు

మోత్కూరు : యువత రక్తదానం చేయాలని, రక్తదానం చేయడంతో ఆపత్కాలంలో ఉన్న వ్యక్తుల ప్రాణాలు కాపాడవచ్చని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని మోత్కూరు మండల యూత్ కాంగ్రెస్ రెడ్‌క్రాస్ జిల్లా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ముందుగా జన్మ దినోత్సవ కేక్‌ను కట్ చేసి నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ మాట్లాడుతూ రక్తం తయారు చేసుకోనిదని, దానం చేయడం ద్వారానే సమకూరుతుందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల కొత్త రక్తం ఉత్పత్తి అయి ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. రక్త దానం చేయడం వల్ల గుండెపోటుకు దూరంగా ఉండొచ్చని పేర్కొన్నారు. శిబిరంలో 50 మంది యువకులు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కారుపోతుల వెంకన్న, మందుల సురేష్, నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, ఎం.మల్లారెడ్డి, బద్దం నాగార్జున్‌రెడ్డి, ఎం.డి.అయాజ్, ఎం.డి.సమీర్, మెంట నగేష్, నిమ్మల శ్రీనివాస్, సమ్మయ్య, అవిశెట్టి కిరణ్, రెడ్‌క్రాస్ జిల్లా డైరెక్టర్లు పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.ఎస్.చారి, మోత్కూరు మండల శాఖ అధ్యక్షులు ఓ.సత్యనాథ్, ఉపాధ్యక్షులు ముప్పా వెంకట్‌రెడ్డి, కోశాధికారి బుస్సా రవి, ప్రతినిధులు చేపూరి అనిల్, హైమద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యేల జన్మదిన వేడుకలు



చౌటుప్పల్ : ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదానం చేస్తున్న నాయకులు



రామన్నపేట : ఎమ్మెల్యేల జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రామన్నపేట : మండలంలో కాంగ్రెస్ నాయకులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య కూడళ్లలో బర్త్‌డే కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వేడుకల్లో ఎంపీపీ పూస బాలమణిబాల్‌నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు జినుకల ప్రభాకర్, పున్న రమేష్, పెద్దగోని వెంకటేశం, కాటెపల్లి యాదయ్య, గర్దాసు సురేష్, పబ్బు మచ్చేందర్ పెద్దులు, మధు, నరసింహ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీరేశంకు మెమొంటో బహూకరణ

చౌటుప్పల్ : పట్టణంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలను డీసీసీబీ మాజీ డైరెక్టర్, నేలపట్ల చేనేత సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ నుంచి నకిరేకల్‌కు వెళ్తున్న ఆయనను పట్టణంలో కలిసి మెమొంటోను బహూకరించారు. ఆయన వెంట ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

భువనగిరిలో రాజగోపాల్‌రెడ్డి జన్మదినం

భువనగిరి : పట్టణంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట గిరీష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర ఆస్పత్రి వద్ద పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్, నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ పబ్బు రాజుగౌడ్, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, బ్లాక్, మున్సిపల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, ప్రేంచందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్ ఉన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండ్లను పంపిణీ చేశారు.

రైతులకు న్యాయం చేస్తాం

సాక్షి ఎఫెక్ట్..

గుండాల : మండలంలోని పలు ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో తూకాల పేరుతో 'రైతుల నిలువు దోపిడీ' అనే కథనాన్ని సాక్షి దినపత్రికలో ఇటీవల ప్రచురించడంతో అందుకు డీఎస్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ సీఈఓ వై.నాగయ్యలు శనివారం స్పందించారు. ఈ సందర్భంగా వారు మిల్లర్లతో మాట్లాడి రైతులకు తగిన న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

కరపత్రాల విడుదల




కరపత్రాలు విడుదల చేస్తున్న భక్తులు

రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి (మఠం) దేవస్థానంలో ఈనెల 6న నిర్వహించే స్వామి వారి కల్యాణోత్సవానికి సంబంధించిన కరపత్రాలను నేస్తం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో శనివారం విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దాచపల్లి రాజు, నాయకులు ఊట్కూరి అశోక్‌గౌడ్, ఆడెపు శ్రీశైలం, నెమిల కేదారి, దాచపల్లి శ్రీను, ఎర్రగోకుల హనుమంతు, కిషన్‌సింగ్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందించాలి

మోత్కూరు : వానాకాలం సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు విత్తనాలు, ఎరువులు సబ్సిడీ ధరలకే అందించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దున్నకాలు ప్రారంభమై రైతులు పంటలు వేసేందుకు సన్నద్ధమవుతున్నందున ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్ముతున్న దుకాణ డీలర్లపై వ్యవసాయ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, పీడీ యాక్ట్, కేసులు నమోదు చేయాలన్నారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.7500 చొప్పున రైతు బంధు డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఆయన వెంట నాయకులు దడిపల్లి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న గుండు వెంకటనర్సు

అమరవీరులకు బీఆర్ఎస్ నాయకుల నివాళి



భువనగిరి పట్టణంలో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద అమరవీరులకు శనివారం భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి అనంతరం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, నాయకులు తాడెం రాజశేఖర్, యువజన నాయకులు నాగారం సూరజ్ పాల్గొన్నారు.

భువనగిరి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద పూలమాల వేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జడల అమరేందర్, కొల్పుల అమరేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ అంజనేయులు, పార్టీ పట్టణ, మండల కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, నాయకులు ర్యాకల శ్రీనివాస్, అబ్బగాని వెంకట్‌గౌడ్, ఇట్టబోయిన గోపాల్, ఇక్బాల్ చౌదరి, రాజు, పాండు, తాడెం రాజశేఖర్, రాజు, నాగు, బబ్లూ, సురేష్, సుభాష్, సూరజ్, అజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

వానాకాలం పంటల సాగుపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈఓ మనీష

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంతో పాటు సర్వేపల్లి, తిమ్మాపురం గ్రామాల్లో వానాకాలం పంటలపై రైతులకు శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈఓ మనీష మాట్లాడుతూ.. విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. లూజుగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, విత్తనాలను కొనుగోలు చేసిన దుకాణం నుంచి పొందిన రసీదును తీసుకోవాలని, పంట కాలం ముగిసే వరకు విత్తన ప్యాకెట్, రసీదును భద్రపరుచుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ నుంచి గుర్తింపు పొందిన అధీకృత డీలరు వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. అవగాహన కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలి

భువనగిరిటౌన్ : ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. శనివారం పట్టణం పరిధిలోని సింగన్నగూడెం చౌరస్తాలో బట్టుపల్లి శ్రీనివాస్ 13వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బట్టుపల్లి శ్రీనివాస్ ప్రజా జీవితంలో నిరంతరం ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తిగా ప్రజల హృదయాల్లో నిలిచారని అన్నారు. ఈ సభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గద్దె నరసింహ, గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, వనం రాజు, దండు గిరి, ఓవల్దాస్ అంజయ్య, అనాజిపురం మాజీ సర్పంచ్ ఎదునూరి మల్లేష్, ఎంపీటీసీ గునుగుంట్ల శ్రీనివాస్, సంగు వనిత, కొలుపుల కృష్ణ, దండు పద్మారావు, దండు యాదగిరి, బ్రహ్మం, రవి, వివేక్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస్ స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు